కర్నూలు | నంద్యాల
వార్త
13 డిసెంబర్ 2025 శనివారం పేజీలు 4

## ఆదోని జిల్లా కోసం ఆలూరులో.. జేపీసీ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

- మద్దతు తెలిపిన ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి

ఆలూరు,డిసెంబరు 12, ప్రభాతవార్త:

ఆలూరులోని పాత బస్టాండ్ వద్ద ఆదోని జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జేపీసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి భారీ ర్యాలీతో ముందుగా వాల్మీకి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. అనంతరం దీక్ష శిబిరానికి చేరుకొని దీక్షలో ఉన్నవారికి పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మన ప్రాంత అభివృద్ధి కోసం చేస్తున్న ఈ దీక్షలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని,




ఆదోని జిల్లాను ఏర్పాటు చేసే వరకు దీక్షను కొనసాగించాలని, ప్రజలంతా ఐక్యంగా నిలిస్తే ప్రభుత్వం స్పందించక తప్పదని ఆయన తెలిపారు. ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అందరు ఏకతాటిపై రావాలని జేపీసీ నాయకులు రాఘవేంద్రాచారి, ఆశోక్‌నందరెడ్డి, భూపేష్, కత్తి రామాంజ నేయులు మాట్లాడుతు పశ్చిమకర్నూలు ప్రాంతం తీవ్రమైన వెనుబాటుతో విలవిలలాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుకా అధ్యక్షులు చంద్ర కాంత్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి చాపల గోపాల్, ఏఐటియుసీ నాయకుడు శివన్న, హౌసింగ్ కార్పోరేషన్ స్టుట్ డైరెక్టరు రామకృష్ణ, బాస్కర్‌నాయుడు, ఎల్లార్థి దర్గన్న, ఎస్కే గిరి, రాజు,ఎల్లప్ప,వీరేష్, కొట్బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులపై.. కుక్కల..దాడి..!

- కుక్క దాడిలో.. చిన్నారి అర్షియాపై చెవికి.. దవడపై తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమంగా ఉండడంతో చిన్నారి అర్షియాను కర్నూల్‌కి.. తరలింపు
- కుక్కల దాడిలో గాయాల పాలవుతున్న అభం శుభం తెలియని చిన్నారులు



**ఆడుతూ.. పాడుతూ బుడిబుడి అడుగులతో సంతోషాల మధ్యలో ఉన్న చిన్నారికి ఒక్కసారిగా ప్రాణాపాయ సంఘటన ఎదురవడంతో పట్టణ ప్రజల హృదయాలను అందరినీ కలిసి వేసిన బాధాకరమైన సంఘటన .. శుక్రవారం పట్టణంలోని ఇస్లాం పేటలో నివాసముంటున్న అర్షియా పై కుక్కల దాడి చేసి.. శరీరంలో దవడ, చెవి, తోపాటు పలుచోట్ల దాడి చేయడంతో.. తీవ్ర రక్త స్థావరంతో గురైన చిన్నారిని వెంటనే తల్లిదండ్రులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు వెళ్లినట్లు సమాచారం..**



ఆత్మకూరు డిసెంబర్12 ప్రభాతవార్త :

చిన్నారులను ఎంతో ప్రేమగా చూసుకుంటున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా ఊహించని సంఘటన జరగడంతో ప్రాణానికే ప్రమాదంగా మారిందని చెప్పవచ్చు.. ఆత్మకూరు పురపాలక సంఘంలో వీధి కుక్కలు, ఆవులు తోపాటు పట్టణ ప్రజల్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాయి రోడ్ల పైన ఆవులు పురవీధుల్లోకి వెళితే కుక్కల బెడదతో పట్టణ ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారు వీధి కుక్కలను పట్టుకోవాలని.. ప్రజలనుపై పిచ్చికుక్కలు దాడి చేస్తున్నాయని పురపాలక సంఘం అధికారులకు ఎన్నిసార్లు ప్రజలు చెప్పినా చలనం లేకుండా పోతుందని ప్రజల ప్రాణాలు అంటే చెలగాటమా.. అంటూ పలువురు పట్టణ ప్రజలు అధికారుల తీరుపై..

• వివరాలు 2లో

## జిల్లా సాధన ఉద్యమం..ఉధృతం..!

### కూటమినేతల్లో.. ముసలం..!




**నానాటికి ఆదోని జిల్లా సాధన కు ప్రజలు ఉద్యమ బాట పట్టడం లో జిల్లా సాధన సమితి సబిలీకృతమైందని చెప్పవచ్చు 2020 జూన్ లో జిల్లా సాధనకు శ్రీకారం చుట్టిన జేపీసీ అనేక ప్రజా ఉద్యోగ కార్మిక విద్యార్థి సంఘాలను సమీకృతపరిచి ఆదోని డివిజన్ పరిధిలోని ఐదు నియోజకవర్గాల్లో జేపీసీ ఏర్పాటు చేసి ఉద్యమం బాట పట్టించింది ఆదోని జిల్లాలో ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి కొంతవరకు విజయం సాధించిందని చెప్పవచ్చు ఐదు నియోజకవర్గాల ఎమ్మిగనూరు పత్తికొండలో టిడిపి ఎమ్మెల్యేలు ఉండగా ఆదోని లో కూటమి ఎమ్మెల్యేగా బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించారు మంత్రాలయం ఆలూరు లో వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నారు అయితే ఎవరికి వారు ఆదోని జిల్లా సాధనకు కృషి చేస్తామని అంటూనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం వెల్లుబుచ్చుతున్నారు**

ఆదోని విద్యడిశంబరు 12 ప్రభాతవార్త :

ఇదిలా ఉండగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి ఆదోని జిల్లా కేంద్రం కాదు మాకు ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం కావాలని తాను ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తానని బహిరంగంగా ప్రకటిం చారు దీనిపై కూటమి నాయకులు ఎవరు స్పందించకపోవడంతో ప్రజలు విశ్వయం వ్యక్తం చేస్తున్నారు ఈ ఐదు నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జులు కలిసికట్టుగా ఆదోని జిల్లా ఆవశ్యకతను ముఖ్యమంత్రి దగ్గర వినిపించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు జిల్లా సాధన కోసం ర్యాలీలు బందులు అన్ని నియోజకవర్గాల్లో జాయిన్ యాక్షన్ నిరాహార దీక్షలతో మంచి ఊపు మీద ఉన్న సమయంలో



ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే ఈ విధంగా స్పందించడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు జిల్లా ఉద్యమ మంచి ఊపు మీద ఉన్న సమయంలో ఎటువంటి ప్రకటనలు ఉద్యమాన్ని నీరుగారుస్తాయని మేధావులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు కూటమి నాయకులు ప్రజా ఆందోళనలో ఏదో మొక్కుబడిగా పాల్గొని ఎవరి దారిని వారు వెళ్లి చేతులు దులుపుకోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు జిల్లా కేంద్రంగా ఆదోనిని గుర్తించడంలో కీలక పాత్ర పోషించాల్సిన కూటమినేతలు ఈ విధంగా ప్రవర్తించడం సూచనీయమని ప్రజలు భావిస్తున్నారు ఇప్పటికైనా ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఇన్చార్జులు ప్రముఖ నాయకులు అందరూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించ వలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## స్కూటరును ఢీకొన్న.. ప్రవేటు బస్సు..!

: కోట పాడులో విషాదం..ఇద్దరు మృతి



నంద్యాల, డిశంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లా శిరువెళ్ల మెట్ట వద్ద శ్రీవాని ప్రవేటు బస్సు స్కూటరును ఢీకొన్న ప్రమాదము లో కోటపాడుకు చెందిన వ్యక్తులు ఇద్దరు మృతి చెందగా గ్రామం శోక సముత్రమైంది. గురువారం రాత్రి పొద్దు పోయిన పిదప శిరువెళ్ల మెట్ట వద్ద కోట పాడుకు చెందిన నాగయ్య, చిన్నయ్యలు స్కూటరుపై వెళ్లుతుండగా హైదరాబాదును నుండి తిరిచీ కి వెళ్లుతున్న శ్రీవాసవి ప్రవేటు ట్రావెల్ స్కూటరు డీ కొని 100మీటర్ల వరుకు స్కూటరు లాగుకుని వెళ్లింది. ఈప్రమాదములో నాగయ్య (50) అక్కడి క్కడే మృతి చెందగా చిన్నయ్యను అసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. విషయము తెలుసుకున్న యంయల్ఎ భూమా అఖిలప్రియ శుక్రవారము ఉదయము కోట పాటు గ్రామానిక చేరుకుని వారి కుటుంబసభ్యులను ఓదార్చాకు. అనంతరము దహణ సంస్కారాలకు రూ 30000 నగదను అందించారు. కుటుంబానికి తాను తెలుగు దేశం పార్టి అండగా ఉంటుందని చెప్పారు. ఇద్దరు తెలుగు దేశం కార్యకర్తలను బస్సు పొట్టన పెట్టుకుందని అన్నారు.

## సచివాలయాలపై.. ఎమ్మెల్యే కొరడా..!

: డోన్ లోని పలు సచివాలయాల ఆకస్మిక సందర్శన
: అక్రమ ఇసుక నిల్వపై తీవ్ర ఆగ్రహం
: సేవల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం
: పారదర్శక విధానాలపై స్పష్టమైన ఆదేశాలు
: సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్న సూచనలు
: గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు



డోన్, డిసెంబర్ 12: ప్రభాతవార్త :

డోన్ మండలంలోని యు.కొత్తపల్లి, ఉడుములపాడు, దేవరబండ గ్రామ సచివాలయాలను శుక్రవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు.కొత్తపల్లి సచివాలయ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక విషయం ఆయన దృష్టికి రావడంతో, సచివాలయం సిబ్బందిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తరువాత ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై అధికారులు వివరించిన అంశాలను సమీక్షించిన ఎమ్మెల్యే, సచివాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సేవల నాణ్యతను మెరుగుపరచడం, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పూర్తి పారదర్శకతను పాటించడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ప్రజలకు సకాలంలో, నాణ్యమైన సేవలు అందేలా సిబ్బంది మరియు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కొట్రాయి గిడ్డరెడ్డి, చాటకొండ ఓం ప్రకాష్, గార్లదిన్నె సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరగట్టులో మృతి చెందిన.. కుటుంబానికి రూ.5 లక్షల సహాయం

ఆలూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త:

బన్ని ఉస్తవంలో మృతి చెందిన హారికెర కోసిగి తిమ్మప్ప కుటుంబానికి అండగా ఉంటామని ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అనానరు. శుక్రవారం మృతుని కుటుంబానికి దేవరగట్టు ఆలయ తరుపున పరిసర గ్రామాల పెద్దల సహాకారంతో రూ, 5లక్షలు ఆర్థిక సహాయ ం అంధించారు. కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత వైకుంఠం శివప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, హారికెర డైరెక్టరు కోసిగి శ్రీను, టిడిపి నాయకులు బొగ్గుల రాముడు, కృష్ణయాదవ్, కొండ పురుషోత్తం, రామాంజనేయులు,



## ప్రజా సమస్యల పరిష్కారంలో.. నాణ్యత తప్పనిసరి

- ప్రతి ఆర్జీపై క్రమబద్దమైన ఫాలో అఫ్‌చేస్తు ప్రజల విశ్వాసాన్నిర పెంపొందించాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధిః

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రజా విజ్ఞప్తులను నిర్ణిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించడం తప్పనిసరి అని ఆ దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సెల్‌లో పీజీఆర్ఎస్ బృంద అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతివిజ్ఞప్తిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని సంబంధిత సమస్యకు సంబంధించిన పరిస్కారం అర్జీదారులు సంతృప్తిచెందేస్థాయిలో ఉండాలని సూచిం చారు. ప్రస్తుతం జిల్లాలో సంతృప్తిస్థాయి 82.27 శాతంగా ఉందని ఈశాతాన్ని



మరింతగా పెంచెందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని, ఆర్జీల పరిష్కారంలో పారదర్శకత వేగం మరియు నాణ్యతపై పర్యవేక్షన ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఆర్జీల పరిష్కార విధానాన్ని సమర్థవంతంగా అమలుచేసేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ఆర్జీలను కేవలం మొక్కుబడి రీతిలో క్లోజ్‌చేయడం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు నిరంతర ఫాలో అఫ్ చేయాలని టీమ్ సభ్యులకు అదేశించారు. ప్రజలు పూర్తిగా సంతృప్తిచెందేవిధంగా పరిష్కారాలు ఉండాలని ఆదిశగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహారించాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో పీజీఆర్ఎస్ నోడల్ అఫీసర్ ఉమామహేశ్వరి, పీజీఆర్ఎస్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా.. "పోలీస్ సంక్షేమ దివస్" ఏర్పాటు

- సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధిః


జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది హోంగార్డ్సు వారి యొక్కసమస్యల గురించి వినతులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ స్వయంగా సీ ్వకరించి వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకొని వాటిపై సత్వరమే తగు పరిష్కారాలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. అయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులను ఎస్పీ అదేశించారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తు పోలీస్ వేల్పేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకొని పరిష్కరిస్తామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యలు తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయటమే లక్ష్యమని తెలిపారు.



## అనేక పోరాటాలతో వాజ్‌పాయ్.. ప్రధానిగా ఎదిగారు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్
- మంత్రి సత్యకుమార్ యాదవ్






కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త.ః

అనేక పోరాటాలతో అటల్ బిహారి వాజ్‌పాయ్ ప్రధానిగా ఎదిగారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. శుక్రవారం అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర బహిరంగసభలో మాట్లాడుతూ వాజ్‌పాయ్ ఉపన్యాసం ఒక సన్మోహన్ శక్తిగా ఉండేదని ఆయన ప్రసంగిస్తుంటే పార్లమెంటు మొత్తం అసక్తి వింటూ ఉండేది. 1953లో పార్లమెంటులో వాజ్‌పాయ్ అడుగుపెట్టిన సమయంలో భావి భారత ప్రధాని అవుతాడని నెహ్రూ అన్నాడన్నారు. సామాన్యవ్యక్తిగా వాజ్‌పాయ్ జీవింతం మొత్తం ఎంతో కష్టంగా సాగిందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్‌పాయ్‌కు నాకు కర్నూలుకు ఒక సంబంధం ఉంది. నేను 1993లోనే ఢిల్లీ వెళ్లిపోవడంతో వాజ్‌పాయ్‌తో పరిచయం ఏర్పడింది. వాజ్‌పాయ్‌కి, వెంకయ్య నాయుడుకి నేను సెక్రెటరీగా పనిచేయడం మహాభాగ్యంగా భావిస్తున్నాను. 2018లో వాజ్‌పాయ్ కీ.శేషులు అయ్యాక కర్నూలు జిల్లాకు తెచ్చి నా చేతులమీదుగా సంకల్పబాగ్ వద్ద అస్థికలను కలిపే అవకాశం నాకు కలిగింది. అటల్, యోడీ సుపరిపాలన యాత్ర ద్వారా అటల్‌జీ మహోన్నత వ్యక్తిత్వం గురించి ప్రజలకు చెబుతనా ్నం, అన్నివర్గాల వారిని సమానంగా చుస్తు వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారు. అందరికి అనుసరణియమైన మార్గం చూపిన వ్యక్తి వాజ్‌పాయ్ అన్నారు. 56 సంవత ్సరాల పాటు ప్రతిపక్ష నేతగా, 12 సార్లు లోక్ సభ సభ్యుడిగా పనిచేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పర్యటించి అన్నివర్గాలను కలిసి అండగా నిలిచారు. ఎమ్మెల్యే పార్థసారథి





మాట్లాడుతూ వాజ్‌పాయ్ పాలనలో దేశం మొత్తం అనేక సంస్కరణలు తెచ్చారు. ప్రతి మహిళ గ్యాస్ కనెక్షన్‌తో వంట చేసుకునే విధానాన్ని అమలుచేశారనా ్నరు. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రపంచం మొత్తం ఆశ్చ ర్యపోయేలా అణుపరీక్షలు చేయించారు. పాకిస్తాన్‌ను తరిమికొట్టి కార్గిల్ యుద్ధంలో గెలిచి భారతదేశం సత్తా చాటారు. దేశానికి దిశ నిర్దేశం చేసిన నేత వాజ్‌పాయ్ అన్నారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఏపీ మొత్తం సువరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పాయ్ పాలన దక్షితను నేటి తరానికి తెలియజేప్పడం సంతోషంగా ఉందన్నారు.

## పెన్షన్ పంపిణీలో అక్రమాలు ఉండకూడదు

: ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు
: అన్న క్యాంటీన్ లలో నాణ్యమైన భోజనం అందించాలి

కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



పెన్షన్ పంపిణీ సందర్భంగా ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పెన్షన్ పంపిణీ అధికారులతో ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ ద్వారా కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయకపోవడం, డబ్బులు వసూలు చేయడం, పంపిణీ సమయంలో సరిగా ప్రవర్తించకపోవడం వంటి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాల్లో వారానికి మూడు సార్లు ఎంపీడీవోలు, డీఆర్డీఏ పీడీలు వెళ్లి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వచ్చే నెల నుండి ఇలాంటి ఫిర్యాదులు రావడానికి తావు లేకుండా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి నెల ఉదయం 7 గంటలకు పెన్షన్ పంపిణీ ప్రారంభించాలని, ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా పంపిణీ చేయాలని, పెన్షన్ దారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం, డీఆర్డీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, లబ్ధిదారులకు ర్యాండమ్ గా ఫోన్ చేసి ఫీడ్‌బ్యాక్ సేకరించాలని ఆదేశించారు. అలాగే అన్న క్యాంటీన్ లలో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఆర్డీఏ పీడీ రమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



హొలహర్వి, డిసెంబరు 12, ప్రభాతవార్త :
సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మీ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా పింఛన్ల పంపిణీలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని విధుల నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతినెల 7 గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు కొంతమంది సమయపాలన పాటించడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిని కలెక్టర్‌కు సరెండర్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన సర్వేలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులపై.. కుక్కల..దాడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పట్టణంలో వరుసగా వీధి కుక్కలు, పిచ్చికుక్కలు దాడి చేసిన సంఘటనలో ఎంతోమంది చిన్నారులు ప్రజలు ఇప్పటికీ కోలుకోలేక పోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి కుక్కల బారి నుంచి భయాందోళన గురవుతున్న ప్రజలకు విముక్తి కల్పిస్తారా లేక చిన్నారిపై జరిగిన కుక్క దాడిని దృష్టిలో ఉంచుకొని ప్రాణాలు పోయినా మాకు ఎలాంటి సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా అనే వేచి చూడాల్సి ఉంది పట్టణంలో ఇస్లాం పేటలో చిన్నారిపై జరిగిన కుక్క దాడిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహంగా రగిలిపోతున్నారు ఏది ఏమైనప్పటికీ చిన్నారిపై జరిగిన కుక్క దాడిని దృష్టిలో ఉంచుకొని ఆత్మకూరు పురపాలక సంఘం ప్రజలకు అధికారులు మంచి చేస్తారా.. ఎవరి ప్రాణాలు పోతే మాకు ఏమని.. వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం.

# నేడు నంద్యాలకు కేంద్ర మంత్రి రాక

## : విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయండి

**నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి :**



నేడు నంద్యాల పట్టణంలోని ప్రభుత్వం అసుపత్రి వద్ద ఏర్పాటు చేస్తున్న వాజుపేయ్ విగ్రహమును ఏర్పాటు చేస్తున్నామని దానిక్ర పారంబించాడానికి కేంద్ర మంత్రి వస్తున్నారని కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని ప్రజలను జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు కోరారు. వాజ్‌పేయ్ విగ్రహంను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర బిజేపి రథసారథిమాదవ్‌తో పాటు కేంద్ర బారీపరిశ్రమలు, ఉక్కు శాఖ కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ రాను న్నారని చెప్పారు. ఉదయం 9గంటలకు విగ్రహం ప్రారింబిస్తాని చెప్పారు కావున బిజేపి నాయకులు కూటమి నాయకలు ప్రజలు విరి విరిగా పాల్గొని విజయవంతము చేయాలని కోరారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా తుగ్గలి నాగేంద్ర

**తుగ్గలి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి శాలివాహాన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్రకు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి వరించింధి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 13 జిల్లాలకు గ్రంధాలయ చైర్మన్ లను నియమించింది. దీంతో కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా తుగ్గలి నాగేంద్రను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింధి. నాగేం ద్రకు పదవి రావడంతో పలువురు రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు ఆయనను కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతు తనకు పదవి ఇచ్చన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, పదవి రావడానికి సహాకరించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తూ మరోసారి టిడిపి అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# పండ్ల తోటలపై రైతులు మక్కువ చూపాలి

**- ఉద్యానవన శాఖ అధికారి శ్రీవాణి**

**నందవరం, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



ప్రతిరైతు పండ్ల తోటలపై మక్కువ చూపాలని ఎమ్మిగనూరు ఉద్యానవన శాఖ అధికారి శ్రీవాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బనవాసి ప్రధానశాస్త్రవేత్త శ్రీరాఘవేంద్ర చౌదరి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం, ఆయిల్ ఫాం సాగు, చిన్ని నీటి కుంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి గురించి రైతులకు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చలి ఎక్కువగా ఉన్నందున మిరప పంటలో ప్రధానంగా నడత బూడిద తెగులు ఏవిధంగా ఆరికట్టుకోవాలో రైతులకు సూచించారు. బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. మచ్చతెగులు నివారణకు హేక్స కానాజోలు 2.5 ఎంఎల్/ లీటరు నీరు లేదా అజాక్సిస్ట్రబిన్ 2 ఎంఎల్/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ముడత వైరస్ వలన వ్యాప్తి చెందుతుంది కాబట్టి దీని నివారణకు ఎకరాకు 10-20 చొప్పున పసుపు మరియు నీలిరంగు అట్టలు పొలంలో ఏర్పాటు చేసుకోవాలి, పొలం చుట్టు కంచ పంటలుగా జొన్న, సజ్జ, కంది పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది, గ్రామ ఉద్యానసహాయకులు రఘువీర్, జగదీష్, గ్రామపెద్దలు ఈరన్న, మల్లిఖార్జున, తిమ్మప్ప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయానికి సీసీ కెమెరాలు అందజేత

**దేవనకొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన దేవనకొండలో వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయానికి సీసీ కెమెరాలను శుక్రవారం దేవనకొండకు చెందిన పిచ్చిగుంట్ల గిడ్డయ్య కుమారుడు రామాంజనేయులు గ్రామపెద్దల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆలయాల్లో ఉండే హుండీ అపహరణ చోరీలకు గురికావడం వల్ల దొంగలను పోలీసులు పట్టుకోవడం కష్టతరంగామారిందన్నారు. దీంతో ఆలయాల అభివృద్ధి వెనుకబడిపోతోందన్నారు. ఆలయాల రక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయన్నారు. సీసీ కెమెరాలను అందజేయడం పట్ల గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామపెద్లఉ వేణుకుమార్, కిట్టు, రంగస్వామి, రఘునాథ్, వేణుగోపాల్‌రెడ్డి, రంగప్ప, కందనాతి రంగన్న, ముని రంగడు తదితరులు పాల్గొన్నారు.



# శక్తియాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్త.:**




మహిళలు విద్యార్థిని విద్యార్థులు అపత్కాలంలో పొందవచ్చని శక్తిటీమ్ కర్నూలు సబ్ డివిజన్ సభ్యులు దేగ శ్రీనివాసులు, వై మద్దిలేటిలు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు డిఎస్పీ ఉపేంద్ర, సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల యందు నర్సింగ్ కళాశాలల యందు కోచింగ్ సెంటర్ల యందు స్టడీ సర్కిల్ యందు విద్యార్థులకు శక్తియాప్ మరియు ఎస్ఓఎస్ ఉపయోగించే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం నగర పరిధిలోని ముజఫర్ నగర్, జడ్పీహైస్కూల్ నందు 180 మంది విద్యార్థిని విద్యార్థులకు డయల్ 112, 181, చైల్డ్ మ్యారేజస్ 1098, సైబర్ క్రైం 1930, వాట్సాప్ నం.7993485111 రోడ్డు సెఫ్టిపై వాటిపై అవగాహన కల్పిస్తు కాల్ చేసినా, మేసెజ్ చేసినా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జడ్పీహైస్కూల్ హెచ్ఎం పివి ప్రసాద్, టీచర్లు పాల్గొన్నారు.

# గ్రామ హెల్త్ శానిటేషన్ సమావేశం

**పత్తికొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



ప్రతి నెల రెండవ శుక్రవారం జరిపిన గ్రామ హెల్త్ శానిటేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దీపిక అధ్యక్షతన మెడికల్ ఆఫీసర్ సుజాత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు ఎంపిహెచ్‌వో సాయిబాబా తెలిపారు. ఇందులో హెల్త్ సెంటర్స్‌లో శానిటేషన్‌పై పలు నిర్ణయాలు తీసుకునన్నట్లు తెలిపారు, అదే విధంగా గ్రామంలో కూడా శానిటేషన్‌పర్యవేక్షణభాధ్యతను గ్రామ శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా గరర్భిణీ స్త్రీలకు మరియు ముఖ్యంగా వృద్ధ దంపతులకు షుగర్, బీపీ పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇలాంటి సమావేశాలు ప్రతి నెల రెండవ శుక్రవారం జరుగుతుందని, ఇందులో గ్రామ ప్రజలు కూడా విరివిగా పాల్గొని తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, ప్రకాష్, వరలక్ష్మి, ఎఎన్ఎంలు, ఎంఎల్‌మెహ్‌పి ఆశాలు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లపై విచారణ చేపట్టిన డీఆర్‌డీఏ పీడీ

**దేవనకొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త;**



మండలంలోని పి.కోటకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పింఛన్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని కొందరు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే పింఛన్లలో ఎవరైనా చేతివాటం ప్రదర్శించినా, అక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓ జ్యోతి, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, మండల సచివాలయ అధికారి రఫీ పాల్గొన్నారు.

# శ్రమిస్తే సాధించలేనిది ఏది లేదు

**: విజేతలకు అభినంధనలు**

**పత్తికొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త :**




కర్నూలు పట్టణంలో ఇటీవల జరిగిన కర్నూలు బాలోత్సవం పోటీలలో పత్తికొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థిని పరవస్తు చెందశ్రీ శ్రీఏకాభి, ఏకపాత్రాభినయం చేసి విజేతగా నిలిచి నందుకు, అలాగే భరత నాట్యం చేసి అధ్భుతంగా ప్రదర్శించి అందరి మననలు పొందినందుకు ఈ అమ్మాయితో పాటు ఎనిమిదవ తరగతి విద్యార్థినీలు కావ్య, మమాలక్ష్మి, కీర్తన మరియు ఏడవ తరగతి విద్యార్థిని రాధశ్రీ, జనని భరత నాట్యం ప్రధర్శించారు. కర్నూలు బాలోత్సవంలో పాల్గొని మన పాఠశాల తరుపున సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందినందుకు, వారిని దగ్గర ఉండి ప్రోత్సాహించిన, సుశీలను ప్రధానోపాధ్యాయురాలు కాటం శ్రీదేవి అభినంధించారు. వారికి షీల్డ్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాఉనిఇ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో అర్జీలు స్వీకరణ

**- తహసిల్దార్ శ్రీనువాసులు**

**నందికొట్కూరు, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్తానిక రెవిన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు ఆర్జీలు స్వీకరించబడుతాయని తహసిల్దార్ బి.శ్రీనువాసులు తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ విలేకర్లతో మాట్లాడుతు ఇకపై మండల ప్రజలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి వెళ్ళి వ్యయప్రయాసాలకు గురి కాకుండా స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులందరు అందుబాటులో ఉంటారని ప్రజల నుండి నేరుగా ఆర్జీలు స్వీవకరిస్తారని తెలిపారు. అంతేకాక ప్రజలు స్తానిక సచివాలయం నందు గాని, ప్రభుత్వ అధికారిక పిజిఆర్ఎస్ సైటు నందు సమస్య పరిష్కారం కొరకు నమోదు చేసుకోవచ్చునని లేదా 1100 కాల్ సెంటర్‌కు సంప్రదించి సమస్య పరిష్కారం కోసం నమోదు చేసుకోవచ్చునన్నారు. కావున నందికొట్కూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని తహసిల్దార్ తెలిపారు.

# విభిన్న ప్రతిభావంతుల హాక్కుల చట్టం కాగితాలకే పరిమితం

**- విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు నాగన్న**



**నందికొట్కూరు, డిసెంబరు 12, ప్రభతవార్త :**
విభిన్న ప్రతిభావంతుల హాక్కుల చట్టం కాగితాలకే పరిమితం అయ్యాయని, సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేశాయని విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు నాగన్న ఆంధోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్తానిక జైకిసాన్ పార్కులో సన్‌మార్గ సేవా సంస్థ ఆధ్వర్యంలో 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2016 హాక్కుల చట్టం ప్రకారం బస్సులలో ప్రయాణించే విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన సీట్లలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని దీంతో నిలబడి బస్సులో ప్రయాణించాల్సిన పరిస్థితులు ఉన్నాయని, 2004లో పట్టణంలో విభిన్న ప్రతిభావంతులకు పగిడ్యాల రోడ్డులో ఇళ్ళ స్థలాల పట్టాలించారని అయితే అది దేవదాయశాఖ కు సంభధించింది అని తెలిసి కూడా అధికారులు మాకు పట్టాలు ఇచ్చారని దీంతో పట్టాలు తీసుకొని 21 సంవత్సరాలుగా వేచి ఉన్నామని మాకు వెంటనే స్థలం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం బ్లాక్లలాగ్ పోష్టులను భర్తీ చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు తగిన గుర్తింపు నివ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన ఏడు వరాలు పకడ్బంధి ప్రణాళికతో అమలు అయ్యేలా చూడాలన్నారు. పట్టణంలో ఉన్న భవిత పాఠశాలలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు చిన్నారుల కోసం ఉదయం నుండి వారికి కోసం వేచి ఉంటారని దీంతో వారు ఉపాధి పొందలేక పోతున్నారని, ప్రభుత్వం వారికి తగిన పారితోషకం ఇచ్చేలా చూడాలని, ప్రస్తుతం ప్రతి చిన్నారకి నెలకు రూ.400లు ఇస్తున్నట్లు అంటున్నారే గాని ఆ నిధులు విడుదల కావడంలేదని వెంటనే స్పంధించాలన్నారు. ప్రస్తుతం భవిత పాఠశాలలోని చిన్నారులకు దాతల సహాకారంతో పరికరాలు, ఆటవస్తువులు, ఫ్యాన్లు, బెంచీలు అందుతున్నాయని, దీంతో అది ఒక్క ప్రాంతానికే పరిమితం అయ్యాయని, కావున ప్రభుత్వమే నిధులు కేటాయించి భవిత పాఠశాలల విబిన్న ప్రతిభావంతుల చిన్నారులకు చేయూత నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్తానిక ఆంధ్ర ప్రగతి బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ చిన్నారులకు పలకాలు, బులపాలు, ఆటవస్తువులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యాక్షుడు షేక్ శావలి, కోశాధికారి శేషమ్మ, సభ్యులు శ్రీనువాసులు, ప్రమీల, సరస్వతి, వెంకటేశ్వర్లు, సామాజిక సేవా కార్యకర్త రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శోభారాణి, వివిధ మండలాల విబిన్న ప్రతిభాంతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్లకు రూ.26 వేలు జీతం వెంటనే ఇవ్వాలి

**- అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సిఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం - ఏఐటియుసి**




**నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్లకు రూ.26 వేల జీతం ఇవ్వాలని, అన్నియాప్‌లను ఒకేయాప్‌కు చేర్చాలని అంగన్వాడి వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, అంగవ్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వామపక్ష కార్మిక సంఘాల రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగవ్వాడి వర్కర్ల ఆధ వ్యర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర వ్వహించడం జరిగింది. కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు, అంగవ్వాడి వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.పి.ఎస్.స్కీమును సద్వినియోగం చేసుకోండి


**నందికొట్కూరు, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం వారు భవన నిర్మాణ క్రమబద్దీకరణ పథకంలో భాగంగా బిల్డింగ్ పీనలైజేషన్ (బి.పి.ఎస్)2025 కు సంభధించి జీవో ఎంఎస్ 225 తేదీ 12.11.2025న మార్గదర్వకాలు జారీ చేసిందని సదరు పథకం ద్వారా పురపాలక సంఘం నుండి ఎటువంటి అనుమతులు పొదని భవనములకు మరియు భవన నిర్మాణ అనుమతికి విరుద్దంగా నిర్మించిన భవనములకు క్రమబద్దీకరణ చేసుకోవచ్చునని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రంగస్వామి తెలిపారు..

# మద్దికెరలో ఎరువుల దుకాణాలు తనిఖీ


**మద్దికెర, డిసెంబరు 12, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెర, పెరవలి గ్రామాల్లో శుక్రవారం నాడు పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు, ఆలూరు ఏడీఏ చెంగల్ రాయుడు, ఏఓ రవి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎరువులను విక్రయిరరాదని ఫర్టిలైజర్ యజమానులను ఎహచ్చరించారు. తనిఖీల్లో ఏఈఓలు భోజరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా ఏర్పాటయ్యేంత వరకు..ఉద్యమం ఆగదు..!

**– మొదట రోజు దీక్షలో కూర్చొన్న సుంకేశ్వరి గ్రామస్తులు**



**మంత్రాలయం, డిసెంబరు 12, ప్రభాతవార్త;**
ఆదోని జిల్లా సాదన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలువు మేరకు మంత్రాలయంలో మొదటిరోజు సుంకేశ్వరి గ్రామస్తులు స్వామినాథం, బాలస్వాముల ఆధ్వర్యంలో 20 మంది కూర్చున్నారు. దీక్షకు మద్దతుగా మంత్రాలయం దళిత సంఘం నాయులు కయ్యోను, సుందరం, యోబు, నెపోలియన్, రాయలసీమ సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి, వై.ఎన్.రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్, బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా సాధన సమితి అధ్యక్షులు శేషాద్రి వీహెచ్‌పీఎస్ అధ్యక్షులు ఆర్.సత్యనారాయణరెడ్డి, ఏపీసీఎల్‌సీ జిల్లా ఉపాధ్యక్షులు కె.గణేష్, బీసీ నాయకులు బతకన్నా, ఎమ్మిగనూరు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, ఆదోని జేఏసీ నాయకులు కాష్ల గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు భీమన్న, బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడంఎట్ రుద్రాక్షల దస్తగిరి, బీఎస్పీ బోయ కన్వీనర్ బోయ రవికుమార్, బీసీ సంఘం నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు, ఆటో యూనియన్ నాయకులు రాజు, బీఎస్ఎస్ నాయకులు ప్రసన్న, వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్ లీడర్ మహబూబ్, మాల మహానాడు నాయకులు గడ్డం హుసేని తదితర సంఘం నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అమ్రేష్ మాట్లాడుతూ ఆదోని డివిజన్ పశ్చిమ ప్రాంతం వలసల నివారణ ప్రాజెక్టుల నిర్మాణం, విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన వైద్యం, రోడ్లు నిర్మాణం ప్రజలకు అందుబాటులో రావాలంటే జిల్లాతోనే సాధ్యమన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలన్నారు. ఈ దీక్షకు రాజకీయ, వామపక్ష పార్టీలు, వివిధ సంఘం నాయకులు, ప్రజలందరూ మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాసు, కుమార్, రాజు, రాజేష్, లోకేష్, దేవా, చిన్నబాలస్వామి, ఆదాము, కుమారస్వామి, నరసింహస్వామి, వీర ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గనుల పర్యావరణ ఖనిజ సంరక్షణపై అవగాహన



**వెల్దుర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
గనుల పర్యావరణ,ఖనిజ సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్క మైన్స్ నిర్వాహకులు తీసుకోవాలని టీమ్6 కన్వీనర్ రఘురాం అన్నారు.ఐబిఎం ఆధ్వర్యంలో గనుల పర్యావరణ,ఖనిజ సంరక్షణ వారంలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎస్.బోయినపల్లిలోని గ్రామ సమీపంలో ఉన్న యన్.కాంతారెడ్డి ఐరన్ ఓర్ మైన్స్‌ను టీమ్6 కన్వీనర్,సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా మైన్స్‌లో గనుల పర్యావరణ,ఖనిజసంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై నిర్వాహకులతో మాటా్లడారు.రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల8 నుంచి 13 వరకు ఈ కార్యక్రమాలు ఉన్నాయన్నారు.అక్కడ పనిచేసే కార్మికులకు వారు అవగాహన కల్పించారు.మైన్స్‌లో గనుల పర్యావరణ,ఖనిజ సంరక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలను మైన్స్ వారిని అడిగి తెలుసుకున్నారు.మైన్స్ వారి అధ్యక్షతన వారు మొక్కలు నాటి నీరు పోశారు.అనంతరం వారికి మైన్స్‌వారు సన్మానించారు.మైన్స్‌లో నియమనిబంధనల మేరకు మైన్స్ చుట్టూ చెట్లు పెంచడం,దుమ్ము రాకుండా నీరు చల్లించడం వంటి అన్ని జాగ్రత్తలు తీసుకుంటుండడంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.మైన్స్ బాగా చూసుకునే వారికి బహుమతులు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మైన్స్ లీజుదారులు,మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ప్రస్తావన

**కోడుమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త ః**
దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలన్న ప్రస్తావనను నేటి కూటమి పాలకవర్గం నేతలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు తీసుకురావడంతో వాల్మీకుల ఆశలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్‌లో వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చడంపై పెండింగ్‌లో పెట్టారని పార్లమెంట్‌లో సమస్యను లేవదీశారు. అంతే గాక దేశంలో అత్యధిక శాతంలో ఉన్న బోయలను గడచిన పాలక ప్రభుత్వాలు వాల్మీకుల సంక్షేమాన్ని మరిచారని కూడా సభలో చర్చకు రావడం హర్షించితగ్గ విషయమనే చెప్పుకోవాలి. అంతే గాక నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరిరెడ్డి దేశంలో కొన్ని ప్రాంతంలోనే వాల్మీకులను ఎస్టీలుగా కొనసాగుతున్నారని, మరి కొన్న ప్రాంతాలల్లో బిసిలుగా కొనసాగుతున్నారని ఈ విధమైన విధానాలపై దశల వారిగా గడిచిన కే ంద్ర ప్రభుత్వ పాలక వర్గాల దృష్టికి తీసుకువచ్చినా ఆ సమస్యను కేవలం పార్లమెంట్‌లోనే వాల్మీకులను ఎస్టీ జాబిబాలో చేర్చేందుకు బిల్ పెట్టారు కానీ.. ఆ సమస్యను నేటి వరకు కూడా గౌరవ సభ్యుల సభలో ప్రస్తావనకు రాకపోవడంతో వాల్మీకుల మనో బావలుదెబ్బతింటున్నాయి. దీంతో ఎంతో కాలం నుంచి బోయ కులస్థులంతా ఎస్టీలుగు గుర్తించాలని కోరుతూ అలుపెరగకుండా పోరాటాలను చేస్తునే ఉన్నారు. ప్రస్తుతం ఈ సమస్యను నేడు జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లాల పార్లమెంట్ సభ్యులు వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని చర్చకు తీసుకురావడంతో కోడుమూరు వాల్మీకుల సోదరులు బోయ బలరాముడు,ఉపాధ్యాయ సంఘం నాయకులు నీలకంఠం,హనుమంతప్పలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమస్యపై ప్రస్తుత బిజెపి ప్రభుత్వం స్పందించి వాల్మీకులను గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతున్నారు.

# ఆత్మకూరు డివిజన్‌లో త్రోబాల్‌పోటీలో మహిళా జట్టు ప్రథమ స్థానంసాధించాలి - ఎంఈఓ

**పగిద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



ఆత్మకూరు డివిజన్ స్థాయిలో నిర్వహించే త్రోబాల్ పోటీలలో మహిళా టీచర్లు జట్టు ప్రథమ స్థానం సాధించాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో మండలంలోని ఆయా పాఠశాలలలో పనిచేస్తున్న మహిళా టీచర్లకు మండల స్థాయిలో నిర్వహించిన త్రోబాల్ పోటీలలో ప్రతిభను కనబరిచిన మహిళా టీచర్లను ఒక జట్టుగా ఏర్పడ్డారు. వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఎంఈఓ సుభాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ పగిద్యాల త్రోబాల్ మహిళా టీచర్ల జట్టు ప్రత్యేకను చాటి డివిజన్‌స్థాయిలో నిర్వహించే త్రోబాల్ పోటీలలో తప్పనిసరిగా ప్రథమ స్థానం కైవసం చేసుకోవాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మధుసూధనరావు, నెహ్రూనగర్, పగిద్యాల జెడ్పీపాఠశాలలో పనిచేస్తున్న పీడిలు చంద్ర, సుధాకర్ త్రోబాల్ మహిళా టీచర్ల జట్టు పాల్గొంది.

# మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో కార్డియాక్ వింటర్ ప్యాకేజ్

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
చలి కాలంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్కువ ధరల్లో హార్ట్ చెకప్ సేవలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు కార్డియాక్ వింటర్ ప్యాకేజ్‌ను ప్రారంభించింది. ఈ ప్యాకేజ్‌ను జిల్లా ఎస్పీ విక్రంత్ పటేల్ ( ఐపీఎస్) ఆవిష్కరించారు. అదే రోజు ఆయన పుట్టిన రోజు కావడంతో ఆసుపత్రి ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రంత్ పటేల్ మాట్లాడుతూ, మెడికవర్ హాస్పిటల్స్ ఆరోగ్య భద్రత కార్యక్రమం ద్వారా పోలీసు శాఖకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. చలికాలంలో హార్ట్ ఎటాక్ ప్రమాదం ఎక్కువగా ఉండటంతో నియమిత హార్ట్ చెకప్‌లు అవసరమని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు సాధారణంగా రూ.2800 విలువ చేసే ఈ ప్యాకేజ్‌ను చలి కాల ప్రత్యేక ఆఫర్‌గా కేవలం ..499 కు అందిస్తున్నామని చెప్పారు. ఈ సి జి, 2 డి ఎకో, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ వంటి సేవలు ఇందులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ ఖాదర్ బాషా పాల్గొన్నారు. చలి కాలంలో గుండె సమస్యలు పెరుగుతాయని వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ ప్యాకేజ్ 2026 జనవరి 31 వరకు అందుబాటులో ఉంటుంది.

# కర్నూలు వద్దు.. ఆదోని ముద్దు..

**– ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాడతాం**

**– ఆలూరు తాలూకా మాదాసి కురువ సంఘం ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య**

**హొళగుంద, డిసెంబరు 12, ప్రభాతవార్త;**



కర్నూలు వద్దు... ఆదోని ముద్దు అని, ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాడతామని ఆలూరు తాలూకా మాదాసి కురువ సంఘం ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదోని జిల్లా చేయడం వల్ల లాభాలు ఉన్నాయని, విద్య, వైద్యం, ఉపాధి, రవాణా సౌకర్యాలు అందుతాయన్నారు. ముఖ్యంగా రైతు సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాలు, మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పరిశ్రమలు వస్తాయని, వలసలు తగ్గుతాయని, నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# ముస్లింల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం -మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**– షాదీఖాన ప్రహరీగోడకు మాజీ ఎంపిపి ముస్లింలతో కలిసి భూమి పూజ..**

**వెల్దుర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



ముస్లింల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని ముస్లింల షాదీఖానకు ప్రహరీగోడ నిర్మాణానికి సంబంధించి శుక్రవారం ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల అనంతరం టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.అనంతరం జెసిబితో పనులను ప్రారంభించారు.ఈ సందర ్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ ముస్లిం సోదరులంతా తమను కలిసి షాదీఖానకు ప్రహరీగోడ,మౌలికవసతులు కల్పించాలని విన్నవించారన్నారు.తాను ఈ సమస్యను పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో ప్రహరీగోడకు రూ.10లక్షల రుపాయల నిధులు మంజూరుకు ప్రతిపాదనలను వక్ఫ్‌బోర్డుకు పంపామన్నారు.అయితే ఈ షాదీఖాన నిర్మాణ పనులను జామీయా మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఖాజా ఆధ్వర్యంలో తాను చేయిస్తున్నామన్నారు.ఇంకా మరిన్ని వసతులు కల్పించాలని ముస్లిం సోదరులు ఈ సందర్భంగా అడుగగా అన్ని వసతులు కల్పించి త్వరలోనే ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుతో ప్రారంభకార్యక్రమం చేయిస్తామన్నారు.ఈ కార ్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తాం

**సి.బెళగల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



సి సి.బెళగల్ మండల కేంద్రంలోని నీటి సమస్యను 15 రోజు లోపల పరిష్కరిస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ టి అబ్దుల్ ఖాదర్ తెలిపారు సి.బెళగల్ పట్టణంలో వేసిన 25 సంవత్సరాల కిందట పైప్ లైన్లు పాడైపోయినందున గత మూడు రోజులుగా నీటి సమస్య తలెత్తింది ఈ సమస్యను పరిష్కరించేందుకు జల జీవనం మెషిన్ కింద పైప్లైన్లు మంజూరు అయినట్లు వాటిని వెంటనే పైప్ లైన్ వేయించి నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు అదే విధంగా ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు ఈయన వెంట డి ఈ మహమ్మద్ ఖాన్ ఏ ఈ గోనే నాయక్ పంచాయతి కార్యదర్శి శ్యామలమ్మ గ్రామ సర్పంచ్ పాండు రంగన్న తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాల కంపెనీనీ సీజ్ చేయాలి

**గోనెగండ్ల, డిసెంబరు 12, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్ల రైతులకు నకీలి విత్తనాలు అమ్మకం జరిపిన వ్యాపారి,కంపెనీ పై కేసు నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలనీ సీపీఐ జిల్లా సమితీ సభ్యులు మద్దిలేటినాయుడు,పంట నష్టపోయిన రైతులు ఉరుకుందు,రమేష్,నరసింహులు,రంగస్వామి,వీరేష్ తహశీల్దార్‌ను కోరారు.తహశీల్ధార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక రైతులకు మాయమాటలు చెప్పి మొక్కజోన్న పంట అధిక దిగుబడి వస్తుంది.పంటను మేమే కొంటామని చెప్పి విత్తనాలను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.చిరవకు అవి మొలకెత్తి పంట పెరగడం నిలిచిపోయిందన్నారు.ఇప్పుడు కంపెనీ డీలర్ తనకు ఏమి సంబంధంలేని విధంగా ప్రవర్ధిస్తున్నాడని వారు అన్నారు.రైతులకు మోసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లింగన్న,బొబ్బిలి,నరసన్న,రైతులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆంథోనీ పాఠశాలలో సపోస్ క్రిస్టమస్ వేడుకలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు కతోలిక పీఠాధిపతి మహా ఘన జోహానెస్ గోరంట్ల**




**ఆదోనిలీగల్, డిసెంబరు 12, ప్రభాతవార్త ;**
ఆదోని పట్టణంలోని సెయింట్ ఆంథోనీ పాశాలలో శుక్రవారం సపోస్ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కర్నూలు కతోలిక పీఠాధిపతి మహా ఘన జోహానెస్ గోరంట్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీస్తు లోకానికి వెలుగునిచ్చారని, ప్రేమను పంచారని, నిన్ను నీవు ప్రేమించినట్లు నీ పొరుగువారిని ప్రేమించాలని సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.ప్రవీణ్, ఆదోని విచారణ గురువులు ఫాదర్ జి.ప్రవీణ్, సహాయక గురువులు ఫాదర్ విన్సెంట్, ప్రధానోపాధ్యాయులు జి.కేశవయ్య, మారెన్న, సిస్టర్ రేణుక, ఉపాధ్యాయులు శామ్యూల్, నిర్మల మేరీ, నరసన్న, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని 21న బూత్‌లలో చుక్కలు

**– 22, 23 తేదీల్లో ఇంటింటి సందర్శనలు : కలెక్టర్ డాక్టర్ సిరి**

**కర్నూలు హాస్పటల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
జిల్లాలో డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. 21న బూత్ స్థాయిలో చుక్కలు వేయగా, మిస్ అయిన పిల్లలకు 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రచారం కోసం దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఆటోలు, కేబుల్ టీవీ, ఫ్లెక్సీలను వినియోగించాలని సూచించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లలో పిల్లలకు చుక్కలు వేయేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కూడా ఆదేశించారు.

# ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన లక్ష్యంపై అవగాహన

**ఆదోనిలీగల్, డిసెంబరు 12, ప్రభాతవార్త ;**



సమాజంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ఎంతో దోహదపడుతుందని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని సంతెకూడ్లూరు గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రజలకు ఆయుష్మాన్ భారత్ ఆవశ్యకత, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలపై న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలు, చిన్నారుల ఆరోగ్యం, వైద్య సేవలపై శ్రద్ధ, ఇంటి వద్దనే ఉంటూ టెలి మెడిసిన్ వైద్యుల సలహాల ద్వారా అందే సేవలు, ఆరోగ్య సేవల పథకాలు ఎలా నమోదు చేసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు ఇమ్రాన్, న్యాయవాదులు సుబ్బయ్య, ఈరన్న, స్టీఫెన్‌రాజ్, లోకదాలత్ క్లర్క్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**వెల్దుర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



చలికాలంలో వణుకుతున్న నిరుపేదలకు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు దుప్పట్లు పంపిణీ చేసి ఆదుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల్లో ఉన్న నిరుపేద వృద్ధులకు, మహిళలకు, చిన్నారులకు శుక్రవారం ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరు తమకున్న దానిలో నిరుపేదలకు తమ వంతు సహాయసహకారాలతో సేవాకార్యక్రమాలు చేపట్టాలని కోరారు.దీంతో మీ కుటుంబంకు ఆ నిరుపేదల దీవెనలు అందిస్తారన్నారు.మీ కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాతో పాటు క్రీడల్లో నైపుణ్యము సాదించాలి

**నంద్యాల, డిశంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి :**



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సాదించాలని తెలుగు దేశం పార్టి కార్యదర్శ యన్‌యండి ఫిరోజ్ అన్నారు. శుక్రవారము గురురాజా పాఠశాల్లో స్పోర్ట్స డే ను అయన లాంచనంగా ప్రారింబించారు ఈసందర్బముగా క్రికెట్ క్రీడల్లో బాగంగా బౌలింగ్ చేసి అందిరిని అశ్చర్య పరచారు. అనంతరం మాట్లాడుతూ విద్యాతో పాటు క్రీడల్లో కూడ నైపుణ్యమొ సాదించాలన్నారు.

# కోటి సంతకాల ప్రజా ఉద్యమం, చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుంది

**కర్నూలు అర్బన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**



ప్రజా ఉద్యమం కోటి సంతకాల వినతి పత్రాలు ప్రభుత్వానికి సమర్పణకు సిద్ధం చేశామని,ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ హక్కుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తున్నదని వైఎస్ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి ఇంటిని సందర్శించి సేకరించిన కోటికి పైగా సంతకాల వినతి పత్రాలను ఇప్పుడు ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అందిస్తున్న ఈ సంతకాలు ప్రభుత్వంపై ప్రజల నిరసనను, వారి న్యాయమైన డిమాండ్లపై ఉన్న ఆవశ్యకతను స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ వినతిపత్రాల ద్వారా ప్రజలు కోరుతున్నది రాజకీయ ప్రయోజనాలు కాదని, విద్య, వైద్య పరిరక్షణ, బకాయిల విడుదల, సామాన్య ప్రజలకు ఉపశమనమేనని మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా గట్టిగా ప్రజలు కోరుతూ సంతకాలతో తెలియజేశారనీ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల మనోగతాన్ని గౌరవించాలని ఎస్.వి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పందన లేకుంటే ఈ వినతిపత్రాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుందని, ఆందోళనలు కూడా నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలే నడిపిస్తున్న ఈ మహా ఉద్యమంలో వేలాది మంది యువత, మహిళలు, విద్యార్థులు, వృత్తిదారులు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావడం ప్రత్యేకతగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

**: పారిశుద్ధంపై నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తే ఏజెన్సీల మార్పుఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్, ఈహెచ్ఆర్ ప్రోగ్రెస్‌పై కఠిన పర్యవేక్ష**

**కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



జిల్లాలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీలను ఆదేశించారు. పారిశుద్ధం, శుభ్రత, కార్మికుల హాజరు వంటి విషయాలపై శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మాట్లాడుతూ కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్‌ల ద్వారా ఆస్పత్రుల పారిశుధ్యంపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందని, ఇందులో నెగెటివ్ స్పందనలు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచని ఏజెన్సీలపై చర్యలు తీసుకుని అవసరమైతే మార్చివేస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికుల అటెండెన్స్ 100 శాతం ఉండాలని, పేషెంట్లకు డబ్బులు అడగడం వంటి అనుచిత చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. కార్మికులకు సరఫరా చేసే మెటీరియల్ నాణ్యతగా ఉండాలని, వేతనాల చెల్లింపులో ఆలస్యం చేయకూడదని సూచించారు. ఏజెన్సీల పనితీరును సక్రమంగా నమోదు చేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారిని ఆదేశించారు. ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్‌లో పారిశుద్ధ్య కార్మికులు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నమోదు చేయడం లేదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని డిసిహెచ్ఎస్‌ను ఆదేశించారు. ప్రతి రోజు వైద్య సిబ్బంది హాజరు నివేదికలతో పాటు పారిశుద్ధ్య కార్మికుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వివరాలు పంపాలని సూచించారు. సిహెచ్సిలలో డెలివరీలు, సర్జరీలు, ఈహెచ్ఆర్ పురోగతిని వేగవంతం చేయాలని, జనవరి 5 నాటికి ఈహెచ్ఆర్ 90 శాతం పూర్తవాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ కూడా ఖచ్చితంగా 100 శాతం ఉండాలని చెప్పారు. సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 21 న ప్రపంచ ధ్యాన దినోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం



**నందికొట్కూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త:**
ఈ నెల 21న జరిగే ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యాక్రమానికి హాజరు కావలసిందిగా నందికొట్కూరు సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీరామ చంద్ర మిషన్ రాయపు సుధాకర్‌రెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్యను ఆహ్వానించారు. శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, ఏఈ వెంకటేశ్వర్లు, బీసీ సంఘం టౌన్ ప్రసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ




**మిడుతూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను తమ పరిధిలో ఉన్నవాటిని వెంటనే స్పంధించి పరిష్కారించాలని సంభంధిత అధికారులను ఆదేశించారు, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం న్యాయబద్ధమైన అన్ని సమస్యలను పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనువాసులు, ఎంపిడివో దశరథరామయ్య, ఆర్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, టిడిపి నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, స్వామిరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ సమస్యల పరిష్కారం మా బాధ్యత

**– తహసీల్దార్ వెంకటరమణ**



**గడివేముల, డిసెంబరు 12, ప్రభాతవార్త;**
మీ సమస్యల పరిష్కారం మా బాధ్యత అని తహసీల్దార్ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మాట్లా డారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలు అర్జీ రూపంలో విన్నవించుకుని పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఇకపై వ్యయ ప్రయాసాల కోర్చి జిల్లా కేంద్రానికి వెళ్లకుండా స్థానిక తమసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ పాల్గొంటారన్నారు. 1100 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి కూడా తమ సమస్యను విన్నవించుకోవచ్చని ప్రజలకు సూచించారు. కావునా మండల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ విద్యాసాయి స్కూల్‌కు ఎక్సలెంట్ అవార్డు ప్రదానం

**మద్దికెర, డిసెంబరు 12, ప్రభాతవార్త;**
భారతదేశ వ్యాప్తంగా హైటెక్ సిటీ ఎగ్జిబిషన్ సెంటర్ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న స్కూల్ ఎక్సలెంట్ అవార్డు 2025-2026 శ్రీ విద్యాసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తరపున ప్రిన్సిపాల్ బాల సునీత అవార్డు అందుకోవడం జరిగింది. విద్యాపరంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నతమైన స్థాయి విద్యనందిస్తున్నందుకు అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన మద్దికెర మండలనికి ఈ అవార్డు రావడంతో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.




# ఇంత పబ్లిక్‌గా కబ్జా జరుగుతున్నా.. అధికారులు నిద్రపోతున్నారా..!?

**: మా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే ఊరుకోం...!**
**: పాత బైపాస్ విమల రెసిడెన్సి పక్కన ఉన్నటువంటి వంక కబ్జా..**
**: కబ్జాదారులు ఎంతటి వారైనా సరే..చర్యలు తీసుకోవాలని డిమాండ్: గుడిసె ఆది కృష్ణమ్మ**



**ఆదోని డిసెంబర్ 12 ప్రభాతవార్త :**
మండిగిరి పంచాయతీలో పాత బైపాస్ వంకపై నేరంగా కబ్జా.. అధికారులు మాత్రం మోనస్మాధిలో ఎందుకు ఆదోని మండలం మండి గిరి పంచాయతీలో, పాత బైపాస్-విమల రెసిడెన్సీ పక్కన ఉన్న వంకపై కబ్జా బహిరంగంగా జరుగుతోంది. ప్రజా ఆస్తిని దోచుకుపోతున్నా.. అధికారులు కనురెప్పలు కూడా కదపట్లేదు! ఇది నిర్లక్ష్యం కాదు.. ఇది నేరానికి నేరుగా సహకారం! మా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వాళ్లను ఎవరైనా కావచ్చు కానీ ఒకరినీ వదిలేది లేదు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు.ప్రజల భూమిని ఎవరైనా కబ్జా చేస్తే.. వాళ్లకు రంగు, పార్టీ, పరిచయం ఏదైనా ఉండొచ్చు.. కానీ శిక్ష మాత్రం ఒకటే కఠిన చ్య" ఇంత పెద్ద కబ్జా జరుగుతుంటే మీరు ఎందుకు నిశ్శబ్దం. అధికారులకు తెలియదా.. లేక తెలిసి కూడా చూడనట్టుగా నటిస్తున్నారా...? కబ్జాను తక్షణమే తొలగించి భూమిని సర్వే చేసి సరిహద్దులు స్పష్టంచేయాలి. కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి. అక్రమాలకు సహకరించిన అధికారులపై కూడా విచారణ పెట్టాలి. ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైంది.. వెనక్కి అడుగు లేదు. మండగిరి పంచాయతీలో జరుగుతున్న కబ్జా.. ప్రజలు భరించరాని అన్యాయం. ఈ అన్యాయాన్ని ఆపేవరకు, బాధ్యులపై చర్య తీసుకునేవరకు.. ఈ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టంగా ప్రకటించారు.

# వంద వాహనాలతో.. కర్నూలుకు..!

**: బిజెపి సమావేశానికి బయలుదేరిన ఆదోని ఎమ్మెల్యే**

**ఆదోని డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



కర్నూలు పట్టణములో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి నాయకత్వములో దాదాపు వంద వాహనాలతో బయలు దేరి వెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి భారతదేశానికి చేసిన సంస్కరణ వల్లనే భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయని, అలాగే కార్గిల్ యుద్ధ పాకిస్థాన్ పైన విజయం సాధించింది కూడా వాజ్ పాయి నాయకత్వములో జరిగిందని, అంతేకాకుండా భారతీయ రోజ్ గార్ యోజన పథకాన్ని తీసుకుని వచ్చి గ్రామీణాభివృద్ధి వృద్ధికి నిధులు కేటాయించి ప్రతి గ్రామములో సిమెంట్ రోడ్లు చేసేటటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినది కూడా మాజీ ప్రధాని వాజ్ పాయి వారేనని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేసారని అందుకే ఆయనకు భారతరత్న బిరుదును ఇచ్చి గౌరవించడం జరిగిందని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.కర్నూలు బయలుదేరి వెళ్ళిన వారిలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఆదోని కో కన్వీనర్ నాగరాజు గౌడ్, ఆదోని మండల అధ్యక్షుడు బడాయి పంపాపతి, కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, ఎవి సురేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, మహాదేవ, నాగార్జున, వేణుగోపాల్,ఉషారాజు,కపటి రాజు, బడాయి మధు,పూలరఘు, ముని స్వామి మొదలైన నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**– జనసేన పార్టీ ఆలూరు ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప పిలుపు**

**దేవనకొండ, డిసెంబరు 12, ప్రభాతవార్త;**



కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రమైన దేవనకొండలో శుక్రవారం నిర్వహించిన కూటమి నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెర్నెకల్ వెంకప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ఉన్నత పదవులు వస్తాయన్నారు. సమయమనం పాటించాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దేవనకొండ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, దేవనకొండ మాజీ సర్పంచ్ బి.ఉచ్చీరప్ప, జనసేన పార్టీ ఐటీ కో ఆర్డినేటర్ బోయ రంజిత్‌కుమార్, ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ సరోజమ్మ, రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చీరప్ప, రిటైర్డ్ ఆర్మీ రామంజి, వీరేష్, నందు, నాగరాజు, రామలక్ష్మణ్, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవి నీడలో.. కొండ ఫలాలు..!

**: ప్రకృతితో పండిన వెలుగ ఉసిరికాయలు పరికి పండ్లు.. విక్రయాలపై వ్యాపారం**
**: అడవి ఫలాలను సేకరించి వ్యాపార రంగంలో.. స్వసక్తిగా ఉపాధి అవకాశాలు**



**ఆత్మకూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త;**
నల్లమల అడవి ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది చెంచు గిరిజనులు సేకరించిన ప్రకృతితో పండిన కొండ ఫలాలను.. ఎంతోమంది చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి ప్రకృతితో పండిన ఫలాలు ఏమిటి.. అవి ఎక్కడ పండుతున్నాయి... వాటిని ఎలా సేకరిస్తారు.. అనే పలు విషయాలపై మనం పూర్తి వివరాలతో తెలుసుకుందాం... అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన చెంచు గిరిజనులు మహిళలు కొండ ఫలాలను సేకరించి ఆ ఫలాలను అమ్మకాలు జరిపి ఎన్నో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు నల్లమల్ల అడవి ప్రాంతంలోని ప్రకృతి అందాలతో నిండిన అడవులు అక్కడ దొరికే ఫలాలను సేకరించి మహిళలు స్వసక్తిగా ఉపాధి అవకాశాలతో లబ్ధి పొందుతున్నారు ఈ కొండ ఫలాలలో లభించే ఫలాలను ఆరోగ్యకరమైన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి ప్రకృతితో పండిన ఫలాలను తీసుకుంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని మనం ఇదివరకే చూసి ఉంటాం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు చెంచు గిరిజనులు సేకరించిన ఫలాలను తీసుకొని వచ్చి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ముందు కొండ ఫలాలను విక్రయాలు కొనసాగిస్తున్నారు అడవిలో దొరికే ప్రకృతి ఫలాలు, వెలగా, ఉసిరికాయలు, సీతాఫలం, పరికి పండ్లు ల తోపాటు వివిధ రకాల ఎన్నో పండ్లను సేకరించి పట్టణ వాసుల ఆరోగ్య జాగ్రత్తలపై ఈ కొండ ఫలాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు వినియోగదారులు వాపోతున్నారు అన్నగారి ఆశీస్సులతో.. నిత్యం ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో కొండ ఫలాలకు ప్రత్యేక స్థానం దక్కిందని చెప్పవచ్చు గిరిజన బడుగు బలహీన వర్గాల జాతుల చిరు వ్యాపారాలు సొంత వ్యాపారాలతో కొండ ఫలాలను విక్రయాలు చేస్తూ సొంతంగా ఉపాధి అవకాశాలు దొరికించుకోవడం మన నల్లమల్ల ప్రజలకే దక్కిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు



## రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి

**నంద్యాల, డిశంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల జిల్లాలోని శిరువెళ్ల మెట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదములో ఇద్దరు మృతి చెందడముపై రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి తీవ్ర దిగ్భ్రాతి వ్యక్తం చేశారు. వారికి కుటుంబ సభ్యులకు తన ప్రగాడా సానుబూతిని తెలిపారు. తరుచూ ఇలాంటి సంఘటను జరుగుతుండము చాలా బాదకరమని చెప్పారు స్కూటరు ప్రవేటు బస్సు డీకోనడము ఘనటలో ఇద్దరు మృతి చెందడము దురదృష్టకరమన్నారు. .

## వ్యక్తి ఆత్మహత్య

**క్రిష్ణగిరి, డిసెంబర్12,ప్రభాతవార్త :**
మండల పరిదిలోని గుడెంపాడు గ్రామానికి చెందిన సుంకన్న(50) అనే వ్యక్తి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి సుంకన్న త్రాగుడుకు బానిస అయి కుటుంబసభ్యులతో గొడవపడుచూ ఉండేవాడు.కుటుంబసభ్యులు మందు మానుకోమని మందలించి నందుకు మనస్థాపం చెం ది ఈనెల 7వతారీఖున పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినాడు.కుటుంబసభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికి త్స పొందుచూ కోలుకోలేక శుక్రవారం రోజు మరణించినాడు.కుమారుడు మధుశేఖర్ ఇచ్చి న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తె లిపారు.

## పీఎం జన ఆరోగ్య యోజనను సద్వినియోగం చేసుకోవాలి




**కర్నూలు, లీగల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త ;**
ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ద్వారా ఆర్థికంగా నిరుపేదలైన వారు ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్లో ఐదు లక్షల వరకు ఖర్చు అయ్యే ఉచిత ఆరోగ్య చికిత్సలను అందిస్తోందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సదన్ కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు, రోజువారి కూలీపై ఆధారపడి జీవిస్తున్న వారు నిర్మాణం కూలీలు,పెయింటర్స్, సెక్యూరిటీ గార్డు, పారిశుద్ధ్య కార్మికులు మొదలగు వారు ఈ పథకం ద్వార లబ్ధి పొందవచ్చునని తెలిపారు. రోగి హాస్పిటల్ లో చేరి నప్పటి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత 15 రోజుల్లో పాటు చికిత్స అయ్యే ఖర్చులను కేంద్రమే భరిస్తుందని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరాం మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన స్కీం ప్రభుత్వ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని రిజిస్టర్ చేసుకున్న తర్వాత వారు హెల్త్ కేర్ పొందడానికి అర్హత కలిగి ఉన్నారో లేదో తెలుసుకోవడానికి ఆయుష్మాన్ భారత్ యోజన టోల్ ఫ్రీ కాల్ సెంటర్ నెంబర్ 14555 లేదా 1800111565 ఫోన్ చేసి తెలుసుకోవచ్చు ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీవాణి వారి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఫొటో 1 : కార్యక్రమంలో మట్లాడుతున్న లీలా వెంకటశేషాద్రి

## మానవ అక్రమ రవాణా 6మంది బాలురును రక్షించిన అదికారులు

**నంద్యాల, డిశంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిలాంల అదికారుల అప్రమత్తముతో మరో పెద్ద బాల కార్మిక మానవ అక్రమ రవానా ఘనట బయటపడింది.బీహారుకు చెందిన నలుగరు,పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు బాలలను అనంతపురము అనంతరము అక్కడి నుండి బెంగుళూరు పట్టణాల్లో పని కోసం తీసుకోళ్తుండగాశుక్రవారము రైలుల్లో గుర్తించారు. గాజులపల్లె సమీపములో నంద్యాల రైల్దేవ స్టేషన్ పరిదిలో నిర్వహించిన తనికీల్లో బాలల అనుమానస్పద ప్రయాణాన్ని అదికారులు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. నంద్యాల జిల్లా చైల్డుప్రొటెక్షన్ యూనిట్ బచ్చన్ బచావో అందోళన్ రైల్వే పోలీసులు హెర్ప్స్ ఎన్జీవో సంయుక్తంగా బాలలను వారి ఏజెంట్లనుంచి రక్షించారు. చిన్నారులను పని కోసం తరలిస్తున్నట్లు ప్రాదమిక విచారణలో తేలింది.ఘనటపై రైల్వే పోలీసులుకేసు నమోదు చేసి ఈరవానా వలయములో ఉన్న వారిని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంబించారు. తరువాత చిన్నారులను ఉమ్మడి కర్నూలు జిల్లా చైల్డువెల్ఫేరు కమిటి ముందు హాజరుపరిచారు. తాత్కాలిక వసతి కోసం వారిని కడపలో గవర్నమెంటు చిల్డ్రెన్‌హోం ఫర్ బాయ్స్‌కు తరలించారు. సిడబ్ల్యుసి చైర్మపర్సన్ యస్ జుబైదాబేగం మాట్లాడుతూ పిల్లల పూర్తి వివరాలు కుటుంబ నేపద్యము నివేదికలు వచ్చిన వారిని స్వస్థలాలకు పంపించే ప్రక్రియ చేపడతామని తెలిపారు.సంబందిత జిల్లాల సిడబ్ల్యుసిలు విచారన నివేదికల అదారముగా బాలలను తల్లిదండ్రులకు అప్పగిస్తాంని చెప్పారు. ఈ రక్షణ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యుడు పాటిల్ సంజీవరెడ్డి కె.మదు సుదాకరరెడ్డి డిసిపివో స్వప్న ప్రియదర్శిని తదితరులు ఉన్నారు.